Navatelangana - Dt:- 30/4/2017



# మెట్రో పనుల తనిఖీ

- పరిసరాలకు మెరుగుపర్చాలని ఎండీ ఆదేశాలు
- స్టేషన్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూడాలి

మిగతా 4లో

## మెట్రో పనుల తనిఖీ

నవతెలంగాణ - సిటీబ్యూరో

మియాపూర్‌లో మెట్రో రైల్వే స్టేషన్ వద్ద జరుగుతున్న పనులను ఎండీ ఎన్వీఎస్ రెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెట్రో స్టేషన్‌తో పాటు పరిసరాలను మెరుగుపర్చడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఇంజనీరింగ్ అధికారులకు ఎండీ సూచనలు చేశారు. మియాపూర్ స్టేషన్ వద్ద నీళ్లు నిల్వకుండా డ్రెయినేజీ పైపులైన్ ఏర్పాటు చేయాలన్నారు. మెట్రో స్థలంలో ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని, ఫుట్‌పాత్‌లను, స్ట్రీట్ ఫర్నీచర్, బస్‌బేస్, ఆటోబేస్‌లను నిర్మించాలన్నారు. మియాపూర్ నుంచి హైదర్‌నగర్ మధ్య రెండు కిలోమీటర్ల రోడ్‌ను రహగిరి కార్యక్రమానికి వినియోగిస్తున్నందున ఈ ప్రాంతాన్ని మరింత మెరుగుపర్చాలన్నారు.

మెట్రో డిపో స్టేషన్‌ను కూడా గ్రానైట్ రాళ్లతో ఎత్తైన ప్రహరీ నిర్మించి విద్యుద్దీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మెట్రో సీఈ ఎండీ జీయావుద్దీన్, చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ డీవీఎస్ రాజు, ఎస్ఈ విష్ణువర్ధన్‌రెడ్డి, జీఎం బీఎన్.రాజేశ్వర్, ఆర్కిటెక్ట్ శంకర్‌నారాయణ తదితరులున్నారు.